ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 08-12.2025 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ రైజింగ్ విజన్ జాతీయ వికసిత్ భారత్ విజన్ కు దగ్గరగా ఉందని, స్థిరమైన, స్పష్టమైన విధానాలు, పెట్టుబడులను ఆకర్షిస్తాయని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.

2. తెలంగాణ ప్రగతి ప్రయాణంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ ప్రపంచ దేశాల పారిశ్రామిక ప్రతినిధులకు పిలుపునిచ్చారు.

3. వందేమాతరం గేయం దేశానికి శక్తిని, ప్రేరణను ఇచ్చి స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

4. ఇండిగో విమాన సంక్షోభ పరిణామాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని పౌర విమానాయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రాజ్యసభలో చెప్పారు.

-----------------------------------

**Telangana Rising Conclave:**

తెలంగాణ గ్లోబల్ రైజింగ్ సదస్సును హైదరాబాద్ సమీపంలోని ఫ్యూచర్ సిటీలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ మధ్యాహ్నం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ విజన్ జాతీయ వికసిత్ భారత్ విజన్ తో కలసి ఉందని అన్నారు. వికసిత భారత్ సాధించే 2047 నాటికి రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాన్ని సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

**(Soundbyte- Governor)**

తెలంగాణ రైజింగ్ ఇక ఆగదని, ఈ ప్రగతి ప్రయాణంలో చేరి పెట్టుబడులు పెట్టి సహకరించటానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ దేశాల పారిశ్రామిక ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రం ఇప్పుడు చైనా, జపాన్, దక్షిణ కొరియా, సింగపూర్ లాంటి దేశాలతో పోటీ పడాలనుకుంటున్నట్లు చెప్పారు.

వచ్చే పదేళ్లలో రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నమన్నారు.

2047 నాటికి దేశ GDPలో 10 శాతం వాటాను రాష్ట్రం నుంచి అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

**(Soundbyte- CM)**

అంతకు ముందు కేంద్ర బొగ్గుగనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ...

**(Soundbyte- Kishan Reddy)**

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కార్ణాటక ఉపముఖ్యమంత్రి DK శివకుమార్ నోబుల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, పారిశ్రామిక ప్రతినిధులు, కిరణ్ అదానీ, శోభనా కామినేని సహా పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా ప్రసంగించారు. కాగా, ప్రస్తుతం వివిధ దేశాల రాయబారులతో ముఖ్యమంత్రి విడివిడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 40 దేశాల నుంచి రెండు వేలమందిపైగా ప్రతినిధులు హాజరయినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

**MSL**

--------------------------

**వందేమాతరం**

జాతీయ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవంపై లోక్‌సభ చర్చను చేపట్టింది. జాతీయ గేయాన్ని బంకించంద్ర ఛటర్జీ 1875లో రాశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చర్చను ప్రారంభిస్తూ, వందేమాతరం మంత్రం మొత్తం దేశానికి శక్తిని, ప్రేరణను ఇచ్చి, స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని అన్నారు. పవిత్రమైన వందేమాతరం నేడు స్మరించుకోవడం ఈ

సభలోని సభ్యులకు, దేశవాసులకు ఒక గొప్ప గౌరవమని ఆయన అన్నారు. జాతీయ గేయం వందేమాతరం 1947లో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిందని ఆయన అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ఊహించిన కలలను సాధించడానికి ప్రజలను నడిపించే శక్తి వందేమాతరం అని ప్రధానమంత్రి అన్నారు.

**బైట్ - మోదీ**

వందేమాతరం 100వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నప్పుడు, అత్యవసర పరిస్థితి దేశాన్ని కుదిపివేసిందని ప్రధాని మోదీ అన్నారు. వివిధ రకాల అణచివేతలను అమలు చేస్తున్నందుకు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు సమయంలో వందేమాతరం రాయబడిందని ప్రధానమంత్రి అన్నారు. వందేమాతరం స్వాతంత్ర్య ఉద్యమానికి బలాన్ని, దిశను ఇచ్చిందని మోదీ అన్నారు. వందేమాతరం విషయంలో కాంగ్రెస్ రాజీ పడిందని మోదీ విమర్శించారు. జాతీయ గేయంపై కాంగ్రెస్ ముస్లిం లీగ్‌కు తలవంచిందని ఆయన ఆరోపించారు.

**ఎస్ఎస్డీ**

------------------------------

**రామ్మోహన్**

విమాన భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, దానిపై ఎటువంటి రాజీ పడబోమని కేంద్ర పౌర విమానయాన మంత్రి కె. రామ్మోహన్ నాయుడు రాజ్యసభలో అన్నారు. ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డిటిఎల్) మార్గదర్శకాల అమలుకు సంబంధించిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి.. పలు విమానాలు రద్దు కావడానికి దారితీసిన పరిస్థితికి సంబంధించి ప్రభుత్వం విచారణ నిర్వహిస్తోందని తెలిపారు.

**(బైట్- కె. రామ్మోహన్ నాయుడు)**

ఈ నెల 1వ తేదీన ఎఫ్‌డిటిఎల్ మార్గదర్శకాలపై మంత్రిత్వ శాఖ ఇండిగోతో సమావేశం నిర్వహించిందని, ఆపరేటర్‌కు ఏం అవసరమో స్పష్టత ఇచ్చిందని, కానీ, ఆ సమయంలో సిబ్బంది జాబితాను ఇండిగో ప్రకటించలేదని రామ్మోహన్ నాయుడు అన్నారు.

ఎస్ఎస్డీ

--------------------------

**బుద్ధవనాన్ని సందర్శించిన దక్షిణాసియా దేశాల రాయబారులు**

తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనం వారసత్వ థీమ్ పార్క్ తమను ఎంతో ఆకట్టుకుందని దక్షిణాసియా దేశాల రాయబారులు అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనటానికి వచ్చిన ఆయా దేశాల ప్రతినిధులు ఈరోజు బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు బుద్ధపాదాల వద్ద పుష్పాంజలి ఘటించి బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యానవనం, స్థూపవనాలను సందర్శించి మహాస్తంభంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు.

జీఎస్

-----------------------------

**హరీష్ రావు**

రెండేళ్ళ కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వం విజన్, విధ నం ఏంటో అర్థం కావడం లేదని బీఆర్ఎస్ శాసన సభ్యుడు హరీష్ రావు విమర్శించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ప్రతి రోజు ప్రజా దర్బార్‌లో ప్రజలను కలుస్తానని ముఖ్యమంత్రి అన్నారని.. ఆ హామి ఏమైందని ప్రశ్నించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రేవంత్ రెడ్డి ప్రజలకు వేదన, రోదన మిగిల్చారన్నారు. రేవంత్ పాలనలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని విమర్శించారు.

జీఎస్

------------------------------

**అగ్గిపెట్టెలో పట్టుచీర**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ కుమార్ రూపొందించిన అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీరకు మరోసారి ప్రాధాన్యత లభించింది. హైదరాబాద్ ఫ్యూచర్సిటీలో జరుగుతున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ప్రదర్శనలో అగ్గిపెట్టి చీరకు స్థానం లభించింది. రాష్ట్ర చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లో తాను నేసిన అగ్గిపెట్టెలో ఇమిడే చీరకు స్థానం లభించడం చాలా సంతోషంగా ఉందని విజయ్ కుమార్ అన్నారు.

**పిటిసి, రాజన్న సిరిసిల్ల**

--------------------------------

**మహబూబాబాద్ జిల్లా**

మహబూబాబాద్ జిల్లాలోని పలు ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవి రాథోడ్ ఈరోజు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గర్భిణీలను ఆస్పత్రికి తీసుకురావడానికి 102 వాహన సేవను వినియోగించుకోవాలని సూచించారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సిజేరియన్ శస్త్రచికిత్సలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పీటీసీ – మహబూబాబాద్**

-----------------------------

**ఫ్యాక్ట్ చెక్**

ప్రభుత్వం పౌరులను ఈ-పాన్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరిందని వైరల్ అవుతున్న ఈమెయిల్‌ను ప్రభుత్వం తోసిపుచ్చింది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ యూనిట్ ఆ ఈమెయిల్ నకిలీదని తెలియజేసింది. ఆర్థిక, సున్నితమైన సమాచారాన్ని పంచుకోవాలని కోరుతూ వచ్చే ఈమెయిల్‌లు, లింక్‌లు, కాల్‌లు, SMS లకు స్పందించవద్దని కూడా ఈ యూనిట్ పౌరులకు సూచించింది.

**ఎస్ఎస్డీ**

-----------------------------------

**లోన్ యాప్స్**

దేశంలో అనధికార డిజిటల్ లోన్ యాప్‌ల కార్యకలాపాలను అరికట్టడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ (RBI), ఇతర సంబంధిత నియంత్రణ సంస్థలు వాటాదారులతో నిరంతరం సంభాషిస్తున్నట్లు ప్రభుత్వం ఈరోజు తెలిపింది.

**ఎస్ఎస్డీ**

-----------------------------